For Andhrajyothi Edit page

**ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లతో బీసీ నిరుద్యోగులకు పెనుముప్పు** **తేది : 08-07-2025**

యువతరం స్వేచ్ఛ తరంగంలా ఉండాలి. చుట్టూ ఉన్న సమాజంలో ఏం జరుగుతుందో నిశితంగా పరిశీలించి ఎప్పటికప్పుడు అభిప్రాయాలను పంచుకోవాలి. ప్రజలకు లేదా తనకు జరిగిన అన్యాయంపై, కార్యశీలులై కథనరంగంలోకి కదం తొక్కాలి. ఆ దిశగా యువత నిలబడాల్సి ఉంది. వరల్డ్ ఇనిక్వాలిటీ ల్యాబ్ ప్రకారం స్వాతంత్ర్యం రాక ముందు వలసవాదంలో ఉన్న మన దేశంలో ధనిక – పేద ప్రజల మధ్య, ఆర్థిక అంతరాలు పెరి పెద్దయ్యాయి నేటికి. కనుకనే ప్రపంచీకరణ వేళ్లనూకున్న తరుణంలో విద్యార్థి, యువత అంతకు తగినట్లు ప్రతిస్పంధించాలి. అందుకే విద్యార్థులు ప్రశ్నించడం నేర్చుకోవాలి.

రాష్ట్రంలో బీసీ విద్యార్థులు తెలివి లేక కాదు, ప్రశ్నించలేక పోవడంతో ప్రభుత్వం బీసీల విద్య, ఇతర రంగాల అభివృద్ధిపై దృష్టిసారిస్తలేదు. కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాలు ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ తీసుకొచ్చి, విద్యార్థులకు విద్య, ఉద్యోగాలలో తీవ్ర అన్యాయం చేస్తున్నాయి. 1925 లోనే తమిళనాడులో 3 శాతం జనాభా ఉన్న బ్రాహ్మణులు ఉద్యోగాలలో 90 శాతం కబ్జా చేయడమేందని ఆనాడే ప్రశ్నించి ఒంటరి పోరాటం చేసిన యోధుడు పెరియార్. నేటికి బీసీ వర్గాలు అనుభవిస్తున్న రిజర్వేషన్స్ 1952లో పెరియార్ చేపట్టిన ఉద్యమం వల్లనే రిజర్వేషన్లు వచ్చాయని మర్చిపోరాదు. ఇవి కూడ స్వతంత్ర్యం అనంతరం తొలిదశలో త్యాగనీరతి, పట్టుదల, కృషి మూలంగానే సాధించబడినాయి. నేటి పాలకులు ఎవరికి వారుగా, ఒక సిండికేట్గా ఏర్పడి, వివిధ పార్టీల రూపంలో ఉన్న తెగబడి దోచుకోవడంలో ఏకోన్ముకులే. ఈ క్రమంలో బీజేపీ ప్రభుత్వం సామాజికంగా, ఆర్థికంగా, సాంస్కృతికంగా ఒకటేమిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన అగ్రకులాలకు విద్య, ఉద్యోగాల్లో 10% రిజర్వేషన్లు ఇచ్చింది. ఇలా ఇచ్చిన మీరు భూమిలో, సంపదలో, పాలనలో అదే 10% వారికి పరిమితం చేయరెందుకని ప్రశ్నించాలి. తెలంగాణలో 90 శాతం ఉన్న మూడున్నర కోట్ల మంది అణగారిన వర్గాలకు కాదని, 3శాతం పేదలు ఉన్న అధిపత్య కులాలకు 10 శాతం రిజర్వేషన్ ఇవ్వడం తెలంగాణాలో బీసీ నిరుద్యోగులకు అన్యాయం చేసారు. 60 శాతం జనాభా ఉన్న బీసీలకు రాజకీయ అధికారం లేకపోవడంతో 20 ఏండ్లు పోరాడుతే బీసీలకు రిజర్వేషన్ ఇచ్చారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధిపత్య కులాలే అధికారంలో ఉండటం వల్ల పార్లమెంట్లో 48 గంటల్లో బిల్లు పాస్ చేసింది. ఇది భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం అయినా ఉప్పడంకు గల కారణం మహానీయులు అన్నట్లు “కులం, ఆధిపత్యకుల వ్యవస్థ కావడమే”. ఈ కోణంలోనే ప్రధాన మంత్రి మోడీ పార్లమెంట్లో కర్కకంగా ఈ పాలక కులాలకు ఈడబ్ల్యుఎస్ కోటాను 10 శాతం కేటాయిస్తూ ప్రైవేట్ బిల్లును తెలంగాణ (టిఆర్ఎస్. –బిఆర్ఎస్) లో ప్రవేట్ బిల్లును ఎంపీ బూర నర్సయ్య చేతనే పెట్టించి ఆమోదించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమ వర్గాలకు ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ను దిగ్విజయంగా అమలు చేస్తున్నారు. రిజర్వేషన్ ఇవ్వాలంటే రాజ్యాంగబద్ధ కొలమానం ఏమిటంటే, సామాజిక, విద్యావిషయక వెనుకబాటుతనం, దానితో పాటు కులం మరియు అంటరానితనం అంతేగానీ, ఆర్థిక కొలమానం అనేది రాజ్యంగం మొత్తంలో ఎక్కడా ప్రస్తావించలేదు. ఇలా రిజర్వేషన్లు ఇవ్వడం రాజ్యాంగ స్పూర్తికి వ్యతిరేకం.

సామాజికన్యాయాన్ని వల్లేవేసే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున రాష్ట్రంలో 5శాతం లేనివారికి 10 శాతం రిజర్వేషన్లు ఎందుకు ? ఈ కోటాతో బీసీలకు తీరని అన్యాయం జరుగుతుంది కదా. ఎప్పటికైనా ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు రద్దు చేయకపోతే భవిష్యత్లో అత్యున్నత విద్యా, ఉద్యోగాలల్లో సింహభాగం అగ్రకులాలవారే దక్కించుకుంటారు. వడ్డించేవాడు మన వాడైతే బంతిలో ఎక్కడ కూర్చున్న మనకు వడ్డించి పోతడు అన్నట్లు “ పాలకులు, ప్రతిపక్షం అధిపత్యకులాలే కావడంతో ఈ రిజర్వేషన్లపై ఏ పార్టీలు మాట్లాడటం లేదు. పైగా అందరూ అధిక స్థాయిలో ఈ ఈడబ్ల్యుఎస్ కోటాకు కెటాయించు కుంటున్నారు. న్యాయస్థానాలలో కూడా వీరే సింహభాగంలో ఉండడం మూలంగా అడ్డు లేకుండా ఉత్తర్వులు పొందారు. అయితే బడుగు వర్గాల కులాలు, విద్యార్థులు, నిరుద్యోగులు, నాయకులు, మేధావులు, న్యాయవాదులు ఇలా ఒక్కరేమిటి అందరూ మిన్నకుండా ఉండడం ఆశ్చర్యం కలిగించే విషయం. ఎస్సీ, ఎస్టీలకు జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు ఉన్నాయి. అగ్రకులాలకి ఈడబ్ల్యుఎస్ రూపంలో జనాభాకు మించి రిజర్వేషన్లు ఉన్నాయి. కానీ బీసీలకు మాత్రం 50 శాతం జనాభాకు కేంద్ర స్థాయిలో 27 శాతం రిజర్వేషన్లు పేపర్లలో మాత్రమే ఉండి, అమలులో 23 శాతం మేరకు ఉన్నాయి. దీనివల్ల విద్యా, ఉద్యోగాలలో బీసీ విద్యార్థులకు, నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. అందుకే బీసీలు కోరుతున్నది కేవలం 42 శాతం విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు మాత్రమే కాదు, జనాభా దామాషా ప్రకారం బీసీల జనాభా లెక్కల్ని బహిరంగపరిచి వాటాను పెంచి ఇవ్వాలి. అంతేకాదు, శాసనసభ, పార్లమెంటులో బీసీలకి రాజకీయ ప్రాతినిధ్యం కావాలని కోరుతుంది. ఈ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ముఖ్యంగా బీసీ ఉద్యమకారులు, మేధావులు, విద్యార్థి నాయకులు ఉద్యమించాలి. వాస్తవానికి మండల్ కమీషన్ కేసులో తొమ్మిది మంది జడ్జిల చేత 1992లో 50శాతం పరిమితి విధించడమైంది. అంటే రాజ్యాంగ సవరణ ఆ మేరకు జరిగితే తప్ప 50శాతం రిజర్వేషన్ కుదరదు. మండల్ కమీషన్ తర్వాత సుప్రీం కోర్టు ఇచ్చిన అన్ని జడ్జిమెంటుల్లో, వాస్తవానికి మండల్ కమీషన్ కేసులో తొమ్మిది మంది జడ్జిల చేత 1992లో 50శాతం పరిమితి విధించడమైంది. అంటే రాజ్యాంగ సవరణ ఆ మేరకు జరిగితే తప్ప, 50శాతం రిజర్వేషన్ కుదరదు. మండల్ కమీషన్ తర్వాత సుప్రీం కోర్టు ఇచ్చిన అన్ని జడ్జిమెంటుల్లో, ఆర్థిక ప్రాతిపదికన ఇచ్చిన రిజర్వేషన్లను నిరాకరించింది. ఆధిపత్య కులాలకు 10శాతం రిజర్వేషన్ కొరకు, ఆర్టికల్ 15 మరియు ఆర్టికల్ 16లకు సవరణ చేసారు. ప్రభుత్వం 8లక్షల పరిమితి పెట్టిందంటే ఒక నెలకు 66,000 సంపాదించేవారికి రిజర్వేషన్ ఇవ్వడం రాజ్యాంగం ను మోసం చేయడమే.

సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, బావజాల రంగాలో అత్యాంత వెనుకబాటు తనం ఉంటేనే పేదరికం కదా. అలాంటి పేదరింను సామాజిక, రాజకీయ, సాంస్కృతి, భావజాల రంగాలో మెరుగుండి, ఆర్థికంగా కాస్తా తక్కువగా ఉన్నంత మాత్రాన వెనకబడినతనానికి ప్రాతిపదిక

ఎలా తీసుకోని ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కోటా కెటాయిస్తారు ? విద్యలో కెసిఆర్ ప్రభుత్వం అన్యాయం చేసారని గణాంకాలతో సహా అసెంబ్లీలో (శాసన మండలిలో తీన్మార్ మల్లన్న) వివరించడం జరిగింది. కనీసం గురుకుల పాఠశాలలను సైతం బీసీ జనాభా ఆధారంగా ఏర్పాటు చేయలేదు. బీసీలకు 900 గురుకులాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా, కేవలం 260 ఏర్పాటు చేసి కేసీఆర్ తన వివక్షను చాటుకున్నారు. పేదరికమే గీటు రాయిగా ఇచ్చే ఫీజు రియింబర్స్మెంట్ అన్ని వర్గాలకు 100 శాతం ఇచ్చి, బీసీలకు కేవలం 11 శాతానికి పరిమితం చేసి పాలకులు ద్వంద్వ వైఖరిని ఇప్పటికీ చాటుకుంటున్నారు. స్కార్షిప్లు లేనే లేవు. రీ–ఇంబర్స్మెంట్ ఇవ్వడం లేదు. బీసీ ప్రభుత్వ హాస్టల్స్, గురుకుల పాఠశాల భవనాలకు ఒక్క రూపాయి బడ్జెట్ ఇవ్వలేదు. ఇక ఉన్నత విద్య పూర్తిగా ప్రైవేట్ పరం చేసి 95 శాతం బీసీ విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలను పూర్తిగా నిర్వీర్యం చేశారు. ఒక్కమాటలో బడుగు వర్గ పేద విద్యార్థులు చదవడం ప్రారంభించగానే, సర్కార్ బడులకు, వైద్యానికి బడ్జెట్ తగ్గిపోయి ప్రైవేట్ స్థాయిని దాటి కార్పోరేట్ స్థాయికి ఎకబాకింది. దీంతో అన్నింటిలో సిండికేట్గా ఏర్పడి దోచుకోవడం ప్రారంభించారు.

బీజేపీ ప్రభుత్వం తెచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్స్ పేద కులాల కంటే, ఆ కులాల్లో ఉన్న ధనవంతులకే ఉపయోగపడుతుంది. అసలు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలు పరచడంలో అవకతవకలు జరుగుతున్నాయి. వీరికి వీరిపట్లనైనా చిత్తశుద్ధి ఉన్నట్లు అయితే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ పొందిన వారి సర్టిఫికెట్లపై సమగ్రమైన విచారణ జరపాలి. ఎందుచేతనంటే ఈ కులాలు తప్పుడు దృవీకరణ పత్రాలను సృష్టించి, ఉద్యోగాలు సంపాదించారు.

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు వలన ఆధిపత్య కులాలలో చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగం వస్తుంది. బీసీలకు కటాఫ్ 65 అయితే ఈడబ్ల్యుఎస్ పేరిట ఒసీలు 56 వచ్చినా వివిధ గ్రూప్ 2,3,4 తదితర రంగాల్లో సెలెక్టయ్యారు. ఒక్క రిజర్వేషన్ల వలన ప్రతిభ సమాధి అవుతుందని గగ్గోలు పెట్టిన వీరు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్స్ వల్ల ఎస్సీ, ఎస్టీల కటాఫ్ మార్కుల కన్నా తక్కువ మార్కులు వచ్చిన వారికి విద్యా, ఉద్యోగ ప్రయోజనాలు పొందడం ఎంత వరకు సమంజసం? బడుగులకు జరుగుతున్న ఈ అన్యాయానికి కోర్టులు కూడా న్యాయం చేయక పోతే ఏం చేయడం? అభివృద్ధి చెందిన ఓసీ కులాల్లో ఉన్న పేదలకు న్యాయం జరగాలంటే మధ్యప్రదేశ్ ప్రభుత్వం జనరల్ కేటగిరి సీట్లకే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ వర్తింపచేసినట్లు చేయడమే అందరికి మేలు. బీజేపీ ప్రభుత్వం తెచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్స్ పేద కులాల కంటే, ఆ కులాల్లో ఉన్న ధనవంతులకే ఉపయోగపడుతుంది. అసలు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలు పరచడంలో అవకతవకలు జరుగుతున్నాయి. వీరికి వీరిపట్లనైనా చిత్తశుద్ధి ఉన్నట్లు అయితే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ పొందిన వారి సర్టిఫికెట్లపై సమగ్రమైన విచారణ జరపాలి. ఎందుచేతనంటే ఈ కులాలు తప్పుడు దృవీకరణ పత్రాలను సృష్టించి, ఉద్యోగాలు సంపాదించారు.

కొత్త రోస్టర్ టేబుల్లో కూడా ఈడబ్ల్యూఎస్లకు ముందు వరుసలో పాయింట్స్ ఇచ్చుకున్నారు. దాని వలన బీసీల కన్నా ఈడబ్ల్యూఎస్లకు ఎక్కువ పోస్టులు కల్పించారు. స్వాతంత్ర్యానంతరం తొలిదశలో బీసీ రిజర్వేషన్ను కోర్టు కొట్టేస్తే పెరియార్ నాయకత్వంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు జరిగాయి. ఆర్థిక ప్రాతిపదికన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ఇచ్చినప్పుడు ఓసిలతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కూడా వర్తింపజేసిన కొంత న్యాయంగా అనిపించేది. అలా కాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ వర్తిస్తే ఈడబ్ల్యూఎస్ వర్తించదని ప్రత్యేక నిబంధన పెట్టి ఓసి పక్షపాతాన్ని చాటుకుంది. ఓసిలకే ఈడబ్ల్యూఎస్ అన్నప్పుడు ఓపెన్ కేటగిరీ 50శాతంలో నుంచే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు 10 శాతం తీయాలి. కానీ మొత్తం 100%లో 10 శాతం తీయడం అంటే అన్యాయంగా ఎస్సీ, ఎస్టీ, బీసీల పోస్టులని లాగేసుకుని ఓసీలకు ఇచ్చినట్లు కాదా? ఉపకార వేతనాలు పొందాలంటే ఎస్సీ, ఎస్టీలకు రెండు లక్షల ఆదాయం, బీసీలకు 3 లక్షల ఆదాయం ఉండేట్లు మాత్రమే ఆదాయం సర్టిఫికెట్స్ ఉండాలంటారు. అప్పుడే ఆయా సర్టిఫికేట్లు చెల్లుబాటు అవుతాయంటారు. నష్టాన్ని ఎలా నివారించాలి?

ఈ రిజర్వేషన్లను ఉపయోగించుకొని నేటి వరకు ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయో వారందరి ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లను వెరిఫై చేయాలి. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఈడబ్ల్యూఎస్ టికెట్లు జారీ చేశారా లేదా? అని నిగ్గు తేల్చాలి. అక్రమంగా సర్టిఫికెట్ పొందిన వారిని ఉద్యోగం నుంచి తొలగించి క్రిమినల్ చర్యలు చేపట్టాలి. ఆ సర్టిఫికెట్ జారీ చేసిన వారిపై కూడా క్రిమినల్ చర్యలు తీసుకోవాలి. నేటి వరకు వారు పొందిన జీతభత్యాలను రికవరీ చేయాలి. ఆయా స్థానాల్లో ఉద్యోగాలు కోల్పోయిన ఎస్సీ, ఎస్టీ, బీసీ యువతకు ఉద్యోగాలు ఇవ్వాలి. బీసీ బిడ్డలకు జరుగుతున్న నష్టాన్ని నివారించాలంటే ఒకటి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలి లేదా ఈ రిజర్వేషన్లను 1 శాతానికి తగ్గించాలి. లేదా బీసీ రిజర్వేషన్లను పెంచాలి. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఉన్నప్పటికీ బీసీ రిజర్వేషన్లను పెంచడం ద్వారా రిజర్వేషన్ల ద్వారా అన్ని వర్గాల వారికి న్యాయం చేసినట్లు అవుతుంది. అప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అమలును నిలిపివేసి పాత విధానాన్ని కొనసాగిస్తూ నియామకాలు చేపట్టాలి. ఈ దురన్యాయాన్ని ఎండగట్టుతు సామాజిక న్యాయాన్ని అన్ని రంగాలలోకి తేవటానికి చేసిన అనేకానేక ప్రయత్నాల ద్వారా 'చిన్న–జనాధిక్యతగల పెద్ద' కులాలు తమకున్న బలాన్ని చూపించాలి. ఈడబ్ల్యుఎస్ బీసీ నిరుద్యోగులను కాటేస్తున్న వైనాన్ని ఎండగట్టి, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్స్ రద్దు చేసేవరకూ పోరాటాన్ని కొనసాగించాలి. ఆధునిక ప్రజాస్వామ్య యుగంలో హక్కులు సాధించుకోలేని అనామకులుగా మిగిలిపోకూడదంటే పోరాటం చేయడమే మన కర్తవ్యం.

**తీన్మార్ మల్లన్న, ఎంఎల్సి, పాపని నాగరాజు, డాక్టర్ పర్వతం వెంకటేశ్వర్**
**(ఓబీసీ ఇంటెలెక్చువల్ ఫోరమ్)**